పత్రికా ప్రకటన

వి.ఎం.ఆర్.డి.ఏ గ్రీవెన్స్ కు 24 వినతులు

వారంలోగా ఖచ్చితంగా పరిష్కారం కావాలి

వి.ఎం.ఆర్.డి.ఏ కమిషనర్ పి. కోటేశ్వర రావు

వి.ఎం.ఆర్.డి.ఏ, డిసెంబర్ 16: ప్రతి సోమవారం వి.ఎం.ఆర్.డి.ఏ లో నిర్వహించే ఓపెన్ ఫోరం గ్రీవెన్స్ కు ఈ సోమవారం 24 దరఖాస్తులు అందాయి. ఈ దరఖాస్తులను వి.ఎం.ఆర్.డి.ఏ కమిషనర్ పి. కొటేశ్వర రావు స్వీకరించారు. అందిన దరఖాస్తులలో ఒకటి ఇంజినీరింగ్ , అలాట్మెంట్కు మూడు, 8 దరఖాస్తులు ఎస్టేట్ విభగానికి, 11 ప్లానింగ్ విభాగానికి సంబంధించినవి కాగా చీఫ్ అక్కౌంట్స్ అధికారి హరిప్రసాద్ కు 1 దరఖాస్తు వచ్చాయి. ఈ దరఖాస్తులను ఆయా విభాగధికారులైన సెక్రెటరీ ఏ. శ్రీనివాస్, ఎస్.ఈ రామ్మోహన్ రావు, ఎస్టేట్ అధికారి లక్ష్మణ మూర్తి, చీఫ్ అర్బన్ ప్లానర్ సురేశ్ కు, చీఫ్ అక్కౌంట్స్ అధికారి హరిప్రసాద్ లకు దరఖాస్తులను అందజేసి పరిశీలించి వారంలోగా ఖచ్చితంగా పరిష్కారం కావాలని వి.ఎం.ఆర్.డి.ఏ కమిషనర్ పి. కొటేశ్వర రావు ఆదేశించారు.

ఈ గ్రీవెన్స్ నందు ఈఈ లు బలరామ రాజు, భవాని శంకర్, మురళీకృష్ణ, ఉమా శంకర్, బాచి నాయుడు , సోమశేఖర్ , డి. డి దొర, ప్లానింగ్ అధికారులు సుశీల, సాయిబాబా తదితరులు హాజరైనారు.

జారీ: పిఆర్ ఓ, వి ఎం ఆర్ డి ఏ